# ఆలోచన చెప్పే నైపుణ్యతలు

తాను ప్రకటించే సంఘాన్ని గూర్చిన అనేక వాస్తవాలను ఒక సువార్తికుడు గుర్తించవలసి యుంది. నాణ్యమైన దుస్తులు, చిరునవ్వు లొలికే ముఖాలు, స్నేహపూరిత వందనాలు అనేవాటి ముసుకులో అనేక సమస్యలు దాగి ఉంటాయి.

ఉదాహరణకు, ఒకనెల క్రితమే అనుకోకుండ తన భార్యను పోగొట్టుకొన్న ఒక మధ్య వయస్కుడు వేదనచే తుంచివేయబడి, వెనుక సీటులో కూల్చబడే అవకాశముంది. ఆదర్శమైన క్రైస్తవ కుటుంబం అనిపించే దంపతులు అదో అక్కడ కూర్చున్నారు; కాని వాస్తవమేమంటే, వారు ఒకరితోనొకరు మాట్లాడుకొనడం లేనట్టుంది. ఎడమవైపున, నవయవ్వన వనిత తన ఫీలింగ్సుతో ఎంతగా వేదన పడుతుందంటే, కడకు ఆత్మహత్యయే శరణ్యమనుకున్నట్టు ఆలోచిస్తూ, కూర్చునియుంది. కుడివైపున ఒక స్త్రీ వ్యక్తిత్వపు డిజార్డర్ (disorder) వలన జీవితం తీరని యాతన అనుభవిస్తూ ఉంది. ఒకడు త్రాగుడునుండి బయటపడడానికి ప్రయత్నిస్తున్నాడు, ఒక యౌవనస్థుడు డ్రగ్సుకు అలవాటు పడుతున్నాడు, మరియొక అరవైయేండ్ల మనిషి తనకు కేన్సర్ ఉన్నట్టు యిటీవలె కనుగొన్నాడు. వేరు విధంగా చెప్పాలంటే, సువార్తికుడు బోధించేది, సంఘ నాయకులు నడిపించేది స్థానిక సంఘంలో చనిపోతున్నవారితో కూడిన సంఘాన్ని మాత్రమే కాదు, బాధింపబడుతున్న వారితో కూడిన సంఘాన్ని కూడా. అన్నిటికంటే ఎక్కువగా, ఈ వాస్తవం, సంఘ నాయకులు ఆలోచన చెప్పే నైపుణ్యాన్ని పెంచుకొనవలసి యున్నట్టు తెలుపుతుంది.

## ఆలోచన చెప్పడం అంటే ఏమీ?

సలహాదారుడు, అతని తర్ఫీదు మీద సలహానివ్వడం అనేదాని మీద నిర్వచనం ఆధారపడియుంటుంది. వ్యక్తిగత ఆలోచన చెప్పడం అనేది డైరెక్టింగ్, టీచింగ్, ... లేక టాకింగ్ కాదు; కాని, మాట్లాడడంకంటే ఎక్కువగా ఆలకించడంతో అది పని కలిగియుందని (Dr. Paul Southern) చెప్పాడు. సలహా యిచ్చేవాడు, "ఆలకించే చెవిని గ్రహించే హృదయాన్ని"[1] దయచేస్తాడు. వ్యక్తిగతమైన ఆలోచన చెప్పడం ఏదికాదో Southern కూర్చాడు. (1) సలహాయివ్వడం, (2) ఆలోచనపొందే వ్యక్తికొరకు నిర్ణయాలు చేయడం, (3) ఆలోచనపొందే వ్యక్తికి తీర్పుతీర్చడం, (4) ఆలోచనపొందే వ్యక్తిని మెచ్చుకొనడం, (5) సలహాపొందే వ్యక్తి స్వభావాన్ని ఫీలింగ్సుని అలక్ష్యం చేయడం, (6) దయ చూపడం, (7) మించి -

సరిపోల్చుకొనడం, (8) ఆలోచన చెప్పే వ్యక్తి యొక్క సొంత పరిష్కారాన్ని పొందేవానిమీద (రుద్దడం) మోపడం, (9) వాదించడం, (10) హితోపదేశం చేయడం, (11) దంపతులకు ఆలోచన చెప్పేటప్పుడు ఏదో ఒక పక్షానికి ఒరగడం, (12) సమస్య యొక్క తీవ్రతను తగ్గించడం లేక అధికంగా పెంచడం, (13) వ్యక్తిని గూర్చి తనకే వివరించడం, (14) నివారణా విధానాన్ని ఎక్కువ సంగ్రహం చేయడం, (15) ఇతరులు తమ సమస్యలను ఎలా పరిష్కరించుకున్నారో ఉదాహరణలు చెప్పడం.[2]

దీనికి భిన్నంగా, మత సంబంధమైన సెట్టింగులో వ్యక్తిగతంగా ఆలోచన చెప్పడంలో ఉన్న గురి ఏమంటే ఆలకించే చెవిని గ్రహించే హృదయాన్ని యివ్వడం ద్వారా, తమ సొంత సమస్యలకు తామే శ్రేష్ఠమైన గ్రహింపువలన సహాయం చేసికోగలుగునట్లు సహాయపడడమే. అలా ఆలోచన చెప్పడం అనేది సంఘంలో ఉత్పన్నమైనదై ఉండాలి. మొదటిది సైకాలజీకి సంబంధించి; నమ్మదగిన లేక ఆధారంతో కూడిన ప్రతి సూత్రము క్రొత్త నిబంధనలో బోధించబడింది. రెండవది, ఆలోచన చెప్పడంలో మతసంబంధమైనవి నైతిక సంబంధమైనవి నిరంతరం సంబంధం కలిగి ఉంటాయి. మూడవది, బలహీనులైన వారిని "సహించడంతో" కౌన్సిలింగ్ కూడియుంటుంది (రోమా 15:1). Southern ప్రకారం, ఆలోచన చెప్పడానికి తాళపు చెవి ఏమంటే: "ఫీలింగ్సులోనికి దిగడం" *Em* అంటే, "లోనికి," *pathos* అంటే "ఫీలింగ్సు," బాధపడేవేవైనాసరే, గనుక, ఎంపథీ అంటే "ఫీలింగ్సులోనికి" అని భావం. బాగుచేసే ఏదైనా ఉత్పన్నమయ్యేవరకు ఒక వ్యక్తితో మరో వ్యక్తి యింటర్‌యాక్ట్ అవ్వడమే పర్సనల్ కౌన్సిలింగ్.[3]

## ఆలోచన ఎవరు చెప్పాలి?

ఆలోచన చెప్పడానికి పెద్దలు, సువార్తికులు పిలువబడ్డారు. ఆలోచన చెప్పడానికి అర్హులైనట్టు వారు భావించక పోవచ్చు లేదా వారు ఆ పనిలో నిపుణులని కూడా తలంచవచ్చు. ఏదియేలాగున్న, "సిద్ధపడియున్నా, లేకున్నా" మనుష్యులు వారియొద్ద ఆలోచనను వెదకుతున్నట్టు వారు కనుగొంటారు. గనుక, అసలు ఏదీ లేకపోయే దానికంటే, ఈ పరిధిలో కొంత (ట్రయినింగ్) తర్ఫీదు అయినా ఉండడం మేలు.

ఆలోచన చెప్పడంలో సంఘ నాయకులు అనుకూలమైన స్వభావం కలిగి యుండగలరు, కలిగియుండాలి కూడా. *సంఘంలో తమ లక్ష్యసాధనలో ఆలోచన చెప్పడం ప్రయోజనకరంగా ఉంటుందని వారు గుర్తించాలి.* ఉదాహరణకు, (అన్ని కాదు) అనేకమైన, మానసిక, ఉద్వేగ సంబంధమైన సమస్యలు పాపమువలన కలుగుతాయి. ఒక పెద్దగాని, సువార్తికుడుగాని పాపంతో పోరాడటంలో సహాయపడినప్పుడు, ఉద్వేగ సంబంధమైన సమస్యలను జయించేలా అతనికి సహాయపడుతున్నాడన్న మాటే; మరియు ఉద్వేగ సంబంధమైన పోరాడడంలో అతనికి సహాయపడ్డాడంటే, పాపంతో పోరాడటంలో సహాయపడుతున్నట్టే. ఆ రెండింటిలో ఏ ఒక్క సంఘటనలలోనైనా, ఆ వ్యక్తి రక్షింపబడేలా అతడు సహాయపడతాడు. తక్కిన సందర్భాలలో, దుఃఖాన్ని, ఒంటరి తనాన్ని, నిరాశ, వగైరాలను జయించడం అనేది ఒకడు ఆత్మసంబంధంగా ఎదుగక ముందు ఆలోచన చెప్పడం దాని వెంటవచ్చే సువార్త ప్రకటనకు ద్వారం తెరువబడవచ్చు.

సైకాలజీ (psychology) లోను, కౌన్సిలింగ్ (counseling) లోను కొద్దిపాటి తర్ఫీదు

అపాయకరం. సైకాలజీని గూర్చి కొద్దిగా ఎరిగినవాడు, ఉదాహరణకు, ప్రతిదాన్ని సైకాలజీ క్రింద చూడకుండ జాగ్రత్తపడాలి. ప్రవర్తనయొక్క ఒకే కారణం మీద విషయాన్ని కేంద్రీకరింప నివ్వకుండ చూడాలి. ఏ సమస్యకైనా ఒకే కారణమున్నట్టు ఊహించ కూడనంత కాంప్లెక్సు అయినవారు మానవ జీవులు. పరిస్థితులు పైపైననే అర్థం చేసికొని సలహాలు యివ్వకుండ పెద్దలుగాని, సువార్తికుడుగాని వారి హద్దులు ఎరిగియుండాలి. మరియు తాను చేయగలిగిన దానికంటే ఎవరు చేయగలరో ఎప్పుడు తనను రిఫర్ చేయవలెనో కూడా తాను ఎరిగి యుండాలి.

సువార్తికులు, పెద్దలందరు ఆలోచన చెప్ప పిలువబడినా, ఆలోచన చెప్పడంలో అందరూ ఒకే విధమైన తలాంతు కలవారై యుండరు. గనుక, పెద్దలు, సువార్తికులందరు ఆలోచన చెప్పే పనిలో ఎక్కువ కాలం గడప కూడదు. లేక ఎదురుచూడబడరు.

ఆలోచన చెప్పటానికి సంఘంలో పెద్దలు, సువార్తికులు మాత్రమే "తగినవారుగా ఎంచబడనవసరం" లేదు.[4] ఆలోచన చెప్పడానికి యితర క్రైస్తవులు ప్రోత్సహింపబడాలి (మరియు ఆలోచన చెప్పడంలో తర్ఫీదు పొందడానికి ప్రోత్సహించాలి). ఉద్వేగం వలన బాధింపబడుతున్న వారికి సహాయం చేయగల ప్రత్యేకమైన తలాంతు స్థానిక సంఘంలోని "సామాన్యమైన" సభ్యులకు కూడా ఉండవచ్చు. సంఘ నాయకులు అలాటి వారిని వెదకి పట్టి, తమ తలాంతును వారు ఉపయోగించేలా ప్రోత్సహించాలి, మరియు పరిచర్యలో మరి ఎక్కువ ఫలభరితమైన సేవ జరుగునట్లు తర్ఫీదు పొందేవారికి సహాయం చేయాలి. క్రైస్తవులుగా మనం "మన పాపాలను ఒకరితో నొకరు ఒప్పుకొంటూ, ఒకరి కొరకు ఒకరు ప్రార్థన చేసికొంటూ" వెళ్లుతూ ఉంటే (యాకోబు 5:16), "అక్రమముగా నడుచుకొను వారికి బుద్ధి చెప్పుతూ, ధైర్యము చెడినవారిని ధైర్యపరచుతూ, బలహీనులకు ఊతనిస్తూ ..." (1 థెస్స. 5:14), "మనలను మనమే సంతోషపరచుకొనక, బలహీనుల బలహీనతలను భరించుతూ కొనసాగినట్లయితే" (రోమా 15:1), మరియు, ప్రత్యేకించి, క్రీస్తు మనలను ప్రేమించిన ప్రకారం, ఒకరినొకరు ప్రేమించుకోవాలనే ఆజ్ఞననుసరించి మనం ఒకరి నొకరం దయగాను ప్రేమతోను చూచుకొంటున్నట్టయితే (యోహాను 13:34, 35),[5] మానవ జీవులుగాను, దేవుని పిల్లలుగాను పనిచేస్తూ, ఎదగడానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది.

గనుక, ఇంకొక భావంలో, ప్రతి క్రైస్తవుడు మరియొకనికి ఆలోచనకర్తగా పనిచేసే అవకాశమూ, మరియు బాధ్యత కలిగియున్నాడు. అలాటి బాధ్యతను వహించడానికిగాను, ఇతరుల అవసరతలు, పూర్వచరిత్ర అనే వాటిని గూర్చి సునిసితమైన పరిజ్ఞానం, నొక్కి పలుకగలిగిన సామర్థ్యం, మరియు Southern చెప్పినట్టు, వినేచెవి గ్రహించగల హృదయం అవసరమైయుంటాయి.

## నాయకుడు ఎవరికి ఆలోచన చెప్పాలి?

ఆలోచన చెప్పడానికి అవకాశాలు అనేకములు. ఆలోచన చెప్పేదానికి ప్రవేశించడానికి క్రైస్తవులు బహుగా వెనుకంజ వేస్తారు ఎందుకంటే – తాము డీల్ చేయలేనంత పెద్ద సమస్యలుగల జనులకు ఆలోచన చెప్పవలసివస్తుందేమోనని, వాటిని వారు "తమ తలమీదికి తెచ్చు కొంటారేమోనని" వర్రీ అవుతారు. అయినా, సంఘ నాయకులు డీల్ చేయడానికి పిలువబడిన సమస్యలు పెద్దవైన లేక జీవితాన్ని భయపెట్టే పరిస్థితులేవి కావు. వారందరు కూడా

త్రాగుబోతుతనం, డ్రగ్ ఎబ్యూజ్, లేక ఆత్మహత్య, విడాకులు యివ్వబోతున్న సమస్యలే డీల్ చేయబోయేది లేదు.

జనులు రోగులైయున్నప్పుడు, నిరుద్యోగులైనప్పుడు, బాధకలిగినప్పుడు, లేక ఆత్మలో "క్రుంగియున్నప్పుడు" (యితరులతో) మాటలాడగోరతారు. చాలకాలం వరకు వారికి ఆలోచన చెప్పనవసరం ఉండదు; ఏదో ఒక వింతైన ఒత్తిడి క్రింద ఉన్నప్పుడు మాత్రమే కొద్దికాలం వరకే వారికి సహాయం అవసరం. ఆ సమయాల్లో మరియు అలాటి పరిస్థితులలో, సంఘ నాయకుల యొక్క ప్రసన్నత, మరియు వినడానికి వారు కనుపరచే యిష్టం బాగుచేసే ప్రభావాన్ని కలిగియుంటుంది.

సమస్య కఠిన రూపు దాల్చినప్పుడు, లేక నిరీక్షణ అంతా కోల్పోయినప్పుడు నాయకుల హద్దులేమో వారు ఎరిగియుండడం ప్రాముఖ్యం, మరియు యింకా ఎవరు వారికి సహాయపడగలరో వారిని ఎరిగియుండడం అవసరం. ప్రతి సైకాలజిస్టునుగాని లేక సైకేట్రిస్ట్‌నుగాని సంఘనాయకులు నమ్మడానికి వీలులేదు. కొందరు క్రీస్తు – విరోధి భావనలతో పనిచేస్తారు. ఉదాహరణకు, ఒక వేళ్ల భార్య సంతోషంగాలేదనుకో, తన భర్తను కుటుంబాన్ని వెంటనే వదలిపెట్టమని సైకేట్రిస్ట్ సలహాయిస్తాడు, ఎందువలనంటే, కడాపటి విలువ అతని దృష్టిలో వ్యక్తిగతమైన ఆనందమైయుంది. అందువలన, అలాటి థెరపిస్టును సూచింపకుండేలా నాయకులు జాగ్రత్తపడాలి. ఆలోచన చెప్పేది "ఎలా" అని కనుగొనాలంటే, నాయకులు అధికంగా పఠించాలి, సాధ్యమైతే ఆలోచన చెప్పడం అనే దాని మీద క్లాసులు తీసికోవాలి.

## ముగింపు

బాధింపబడే లోకం మన సమాజాల్లో నిలిచియుంది. "నా యెడల జాలిపడువాడు ఒకడును లేడు" కీర్తన రచయితతో జనులంటున్నారు (కీర్తన. 142:4; RSV). ఒక విధంగా, యిర్మీయా దాఖలు చేసిన ప్రశ్ననే వారడుగుతున్నారు: "గిలాదులో గుగ్గిలము లేదా? అక్కడ వైద్యుడే లేడా?" (యిర్మీయా 8:22). లక్ష్యపెట్టేవాడు ఒకడున్నట్టు ప్రభువైన యేసును వెంబడించేవాడు ప్రదర్శించాలి! గాయపడిన హృదయాలకు మన యొద్ద గుగ్గిలం ఉంది. "గుండె చెదరిన వారిని బాగుచేసి వారి గాయాలను కట్టే" వాడు మన దేవుడు (కీర్తన. 147:3). ఆ గుగ్గిలాన్ని మనం పూయవచ్చు.

ఉద్వేగంగా గాయపడిన వారికి ఏ సహాయం చేయకుండగనే, "సమాధానముగా వెళ్లుడి, చలి కాచుకొనుడి, తృప్తిపొందుడి" అని చెప్పకుండునట్లు జాగ్రత్త పడదాం (యాకోబు 2ను చూడు). ప్రభువైన యేసు మేలు చేస్తూ వెళ్లారు. గాయపడిన జనులకు సహాయపడుటకై మనకు చేతనైనదంతా చేతుము.

"దేవుని వ్యక్తి దేవుని స్థానములో నిలిచి దేవుని విధానంలో దేవుని మహిమ కొరకు దేవుని పనిని జరిగించువాడు" అని మిషనెరీ నిర్వచించబడ్డాడు.

---

సూచనలు

[1]Paul Southern, Class Lecture Notes, Personal Counseling, Sydney, Australia, June 29, 1970. [2]Ibid. [3]Ibid. [4]Jay Adams, *Competent To Counsel* (Grand Rapids, Mich.: Baker Book House, 1970). [5]"Seventy-five percent of the therapy in a mental hospital is TLC–Tender, Loving Care." Southern, Personal Counseling.